kaveri seed company limited

kaveri seeds®

01st September 2020

BSE Limited
1st Floor New Trading Ring,
Rotimda Building,
P.J.Towers, Dalal Street, Fort,
MUMBAI – 400 001

Scrip Code: 532899

National Stock Exchange of India Ltd.
Exchange Plaza, 5th Floor,
Plot No.C/1, G Block,
Bandra Kurla Complex, Bandra (E)
MUMBAI – 400 0051

Scrip Code: KSCL

Dear Sirs/Madam,

Sub: Newspaper Advertisement – Regulation 47 of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015 – Reg.,

Pursuant to Regulation 47 of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, we are enclosing the copies of the Notice published in the newspapers, Business Standard and Nava Telangana, inter alia, intimating the Shareholders that the 33rd Annual General Meeting of the Company will be held on **Tuesday, the 29th day of September, 2020** through Video Conferencing/ Other Audio Visual Means.

Please take the information on record.

Thanking you,

Yours faithfully,
For KAVERI SEED COMPANY LIMITED

Kaveri seed company limited Sec'bad.

C. MITHUNCHAND
WHOLE TIME DIRECTOR

ఐక్యవేదిక పోరాటానికి సంపూర్ణ మద్దతు

- సీపీఎస్ రద్దు చేయాలి..సమస్యలను పరిష్కరించాలి: ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

సీపీఎస్ రద్దు చేయాలనీ, ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, పబ్లిక్ సెక్టార్ అండ్ కాంట్రాక్టు ఉద్యోగుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టే పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్టు ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఐక్యవేదిక డిమాండ్లన్నీ పాతవేనని తెలిపారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ విధానాని రద్దు చేసి పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. తక్కువ సర్వీసుతో చనిపోయిన వారి కుటుంబానికి, తక్కువ సర్వీసుతో ఉద్యోగ విరమణ చేసిన వారికి పాత పెన్షన్ ప్రకారము కనీస పెన్షన్ చెల్లించే ఏర్పాటు చేయాలని కోరారు. పీఆర్సీ రిపోర్టు తెప్పించి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, సిబ్బందికి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీం కోర్టు తీర్పు చెప్పి రెండేండ్లు గడుస్తున్నా పట్టించుకోకపోవడం దారుణమని విమర్శించారు. వారికి వెంటనే పూర్తి వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు ఐదేండ్లుగా పెండింగ్‌లో ఉన్న పదోన్నతులను వెంటనే చేపట్టాలని కోరారు. 2017, 2019లో అప్ గ్రేడ్ చేసిన పండిట్, పీఈటీ పోస్టులలో కూడా పదోన్నతులు ఇవ్వలేదని గుర్తుచేశారు. కోర్టు ఆటంకాలను తొలగించి పదోన్నతులు ఇవ్వాలనీ, విద్యాశాఖ ఈ విషయంలో చొరవ తీసుకోవాలని సూచించారు. జూనియర్ కళాశాలల్లో కూడా పదోన్నతులు అమలు చేయాలని కోరారు. ఉపాధ్యాయులకు అంతర్‌జిల్లా బదిలీలు, రెగ్యులర్ బదిలీలు, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలు, కాంట్రాక్ట్ లెక్చరర్లకు పనిచేసే కళాశాలల మార్పు వంటి అంశాలు ఒక్క పైసా ఖర్చు లేనివనీ, వాటిని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పోరాటాల ద్వారా ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తేనే సమస్యలు పరిష్కారం అవుతాయనీ, మంగళవారం జరిగే పోరాటంలో పెన్షనర్లు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఎమ్మెల్సీ నర్సిరెడ్డి పిలుపునిచ్చారు.